# విశాలాంధ్ర గోదావరి జిల్లా
## కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

## ఎస్సీ సొసైటీ భూములు అన్యాక్రాంతం చెయ్యొద్దు

**విశాలాంధ్ర - రాజోలు :** చమురు అన్వేషణ పేరుతో ఏవిఆర్ అనే బినామీ కంపెనీ తీర ప్రాంతంలో ఉన్న ఎస్సీ సొసైటీలకు చెందిన భూములను దౌర్జన్యంగా, అన్యాయంగా లాగేసుకోవటానికి ప్రయత్నించడం దుర్మార్గమని, ప్రభుత్వం వెంటనే ఆ కంపెనీని రద్దుచేసి దళితుల భూములకు రక్షణ కల్పించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె. సత్తిబాబు, రాజోలు నియోజకవర్గ కార్యదర్శి దేవ రాజేంద్రప్రసాద్ అన్నారు. సఖినేటిపల్లి మండలం అంతర్వేది పాలెంలో గురువారం గెద్దం. ప్రభాకర్ రావు అధ్యక్షతన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాజోలు నియోజకవర్గ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీలకు చెందిన భూములకు వ్యక్తిగత పట్టాలు ఇవ్వటం వలన భూములు చేతులు మారే అవకాశం ఉన్నందున సమిష్టి పట్టా ఇవ్వాలని అన్నారు. వామపక్షాలు యూపీఏ ప్రభుత్వంలో ఉండగా వలస కార్మికుల నిర్మూలనలో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకొచ్చిందని, ఈరోజు కేంద్ర ప్రభుత్వం నిధులు విడుదల చేయకుండా ఈ పథకాన్ని నీరుగార్చడానికి ప్రయత్నిస్తున్నదని అన్నారు. ఉపాధి హామీ కూలీల వేతనాన్ని 600కు పెంచాలని పని దినాలు 200 రోజులకు పెంచాలని సమావేశం తీర్మానించింది. ఈ కార్యక్రమంలో జంపన ప్రసాదరావు, నల్లి బుజ్జిబాబు, దీపాటీ గంగాచలం, వై వెంకట్, సఖిలే శ్రీను, ఉచ్చుల బాలాజీ తదితరులు పాల్గొన్నారు. అనంతరం నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా దొండపాటి నరసింహారావు, అధ్యక్షులుగా డి బుజ్జి రాజు, ఉపాధ్యక్షులుగా మేడిచర్ల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శిగా గెద్దం ప్రభాకర్ రావు, కార్యదర్శిగా పుల్లెల ఆనంద్, కోశాధికారిగా నల్లి బుజ్జి బాబు మరో 9 మంది కమిటీ సభ్యులను ఏకగ్రీవంగా ఈ మహాసభ ఎన్నుకున్నది.

## ఎస్‌బిఐ రుణ సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర - అమలాపురం :** భారతీయ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అందిస్తున్న రుణ సదుపాయాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్ సూచించారు. అమలాపురం మండలం ఇందుపల్లి గ్రామంలో ఎస్‌బిఐ బండారులంక శాఖ ఆధ్వర్యంలో బిసి కమ్యూనిటీ హాలులో నిర్వహించిన జన సురక్ష కార్యక్రమంలో ప్రవీణ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఎస్‌బిఐ అందిస్తున్న వివిధ పథకాలు, రుణాలు, ఇన్సూరెన్స్ స్కీములు గురించి వివరించారు. ఏ రంగం వారైనా పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు వస్తే ఎస్‌బిఐ ఋణ సౌకర్యం అందిస్తుందని ఆయన తెలిపారు. మరో ముఖ్య అతిథిగా పాల్గొన్న రీజనల్ మేనేజర్ గున్నేశ్వరరావు మాట్లాడుతూ ప్రతీ కుటుంబంలో ప్రతీ ఒక్కరూ ఎస్‌బిఐ పథకాల ద్వారా లబ్ధిపొందా లని సూచించారు. ఈ సందర్భంగా ఇందుపల్లి గ్రామానికి విచ్చేసిన ఎస్‌బిఐ జనరల్ మేనేజర్ ప్రవీణ్ కుమార్, రీజనల్ మేనేజర్ గున్నేశ్వరరావులను సర్పంచ్ చొల్లంగి శివాలినీ అప్పాజీలు బండారులంక చీఫ్ మేనేజర్‌లు ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చొల్లంగి శివాలిని అప్పాజీ, బండారులంక ఎస్‌బిఐ చీఫ్‌మేనేజర్ వేణుగోపాలరెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, నాయకులు మల్లుల పోలయ్య, బ్యాంకు మిత్ర ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**విశాలాంధ్ర - పిఠాపురం రూరల్ :** ప్రజల ఆరోగ్యం కోసమే ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశామని జెబిఆర్ హాస్పిటల్ అధినేత డాక్టర్ వీరబాలాజీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ఉచిత వైద్య శిబిరంలో దాదాపు 100 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేసినట్టు తెలిపారు. ప్రతి ఆరు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేయించుకొని ఆరోగ్యంగా ఉండాలని, వివిధ వ్యాధుల నుండి కాపాడుకోవాలని, ఎప్పటికప్పుడు వైద్యుల సలహాలు తీసుకోవాలని సూచించారు.

## బీజేపీ మండల అధ్యక్షులు రాజారావు మృతి

**విశాలాంధ్ర - అంబాజీపేట :** భారతీయ జనతా పార్టీ అంబాజీపేట మండల అధ్యక్షులు, పసుపల్లి మాజీ సర్పంచ్ పులిమే రాజారావు కన్నుమూశారు. ఇటీవల ఆయన అనారోగ్యంతో బాధపడుతున్నారు. సర్పంచ్‌గా పసుపల్లి గ్రామాన్ని ఎంతగానో అభివృద్ధి చేశారు. ప్రస్తుతం భాజపా మండల అధ్యక్షుడిగా సేవలందిస్తున్నారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. రాజారావు మృతికి బీజేపీ నాయకులు సంతాపం తెలిపి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన భౌతిక దేహంపై పార్టీ జెండా కప్పి శ్రద్ధాంజలి' ఘటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మానేపల్లి అయ్యాజీ వేమా, ఉత్తరాంధ్ర జిల్లాల బిజెపి ఎస్సీ మోర్చా జోనల్ ఇంచార్జ్ కొల్లి సూర్యారావు, నియోజకవర్గ బీజేపి కన్వీనర్ చీకురుమిల్లి వెంకటేశ్వరరావు, అమలాపురం నియోజకవర్గ బీజేపీ కన్వీనర్ అయ్యల భాస్కరరావు, మండల బిజెపి కార్యదర్శి గంటి దుర్గారావు, అయినవిల్లి మండల బీజేపి అధ్యక్షులు కుడిపూడి చంద్రశేఖర్, బిజెపి నాయకులు మానేపల్లి సాయి, మేడిశెట్టి నారాయణరావు, ఎం.సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలు నిగ్గు తేల్చే హక్కు ప్రతిపక్ష పార్టీలకు ఉంది

**విశాలాంధ్ర - కపిలేశ్వరపురం :** అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం తనకు తెలిసి ఎన్నడూ లేనివిధంగా మండపేట నియోజకవర్గంలో ఈ మధ్య కాలంలో కక్ష సాధింపు ధోరణి అనే విష సంస్కృతి అమలు జరుగుతున్నదని మాజీ ఎంపీపీ, మాజీ ఆర్‌టిసి జోనల్ ఛైర్మన్ నెక్కంటి బాలకృష్ణ, కిషోర్ బాబు పేర్కొన్నారు. కపిలేశ్వరపురం మండలం అంగర గ్రామంలో గల తన స్వగృహంలో నెక్కంటి బాల కృష్ణ మీడియా సమావేశంలో మాట్లాడారు. ఏ పార్టీ అధికారంలో ఉన్నా అక్రమాలు నిగ్గు తేల్చేహక్కు ప్రతిపక్ష పార్టీలకు వుందన్నారు. అక్రమ మైనింగ్ జరుగుతున్నట్లు ఆరోపించబడిన కేశవరం గ్రామం ఒక ప్రజా ప్రతినిధిగా వెళ్ళి వాస్తవాలు తెలుసుకోవలసిన బాధ్యత వేగుళ్ళ జోగేశ్వరావుకు వుందని నెక్కంటి బాల కృష్ణ అన్నారు. కేశవరం గ్రామం ప్రతిపక్షాలకు ఒక నిషిద్ధ ప్రాంతంగా పరిగణించి పోలీస్ బలగంతో అడ్డు కోవడం ఒక పొరుడిగా తీవ్రంగా ఖండిస్తున్నట్లు బాలకృష్ణ పేర్కొన్నారు. నిజంగా అక్కడ గ్రావెల్ మైనింగ్‌లో ఎటువంటి అక్రమాలు జరగకపోతే ఎమ్మెల్యే వేగుళ్ళ, జనసేన నాయుకుడు లీలా కృష్ణలను అనుమతించి మీడియా సమక్షంలో నిజాయితీని నిరూపించుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పేదలకు మేలుచేస్తున్న సీఎం జగన్

**విశాలాంధ్ర - జగ్గంపేట :** మధ్యవర్తులు ఎవ్వరూ లేకుండా పేదవారికి మేలు చేస్తున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అని వైసిపి సీనియర్ నేత, కాకినాడ జిల్లా జెసిఎస్ కో ఆర్డినేటర్ ఒమ్మి రఘురామ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి అనే కార్యక్రమాన్ని గురువారం జగ్గంపేట మండలం మల్లిశాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు పాల్గొని తొలుతగా వైఎస్సార్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ జెండాలను పలు చోట్ల ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ అందరికీ మేలు చేసే సీఎం జగన్ గురించి ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట ఎంపిపి అత్తులూరి నాగబాబు, మార్కెట్ కమిటీ ఛైర్మన్ జనపరెడ్డి బాబు, ఎంపిడిఒ వసంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాయ మాటలతో యువతను మోసం చేసిన జగన్

**విశాలాంధ్ర - జగ్గంపేట :** ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ ద్వారా లక్షల్లో ఉద్యోగాలు కల్పిస్తానని జగన్ మాయ మాటలు చెప్పి మోసం చేశారని తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు అడబాల వెంకటేశ్వర రావు విమర్శించారు. యువత ఓట్లతో అధికారంలోకి వచ్చిన సీఎం జగన్ యువతను మోసం చేశారని విమర్శిస్తూ టిడిపి అధ్వర్యంలో నిరసన చేపట్టారు. నియోజకవర్గ పార్టీ కార్యాలయం నుండి జగ్గంపేట సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ యువతతో పాటు నిరసన ర్యాలీలో పాల్గొన్నారు. తొలుత ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి అనంతరం యువతకు ఉద్యోగాలు కల్పించాలంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు జాబు రావాలంటే బాబు రావాలని నిరుద్యోగ యువత కోరుకుంటున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పోతుల మోహనరావు, మంగరౌతు రామకృష్ణ, ఉంగరాల గణేష్, కొత్త కొండబాబు, కంచుమర్తి రాఘవ, పాఠంశెట్టి మురళీకృష్ణ, బొల్లంరెడ్డి రామకృష్ణ, బోదిరెడ్ల సుబ్బారావు, బద్ది సురేష్, అధిక సంఖ్యలో నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## నడవపల్లిలో గడపగడపకు ఎమ్మెల్యే

**విశాలాంధ్ర - కాట్రేనికోన :** మండలంలోని నడవపల్లి పంచాయతీ పల్లిపాలెం. పల్లంకుర్రు పంచాయతీ పరిధిలోని పోరలో గురువారం తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, ముమ్మిడివరం శాసనసభ్యులు పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గడపగడ ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఇంటింటా తిరిగారు. రానున్న 2024 ఎన్నికల్లో జగనన్నను ఆశీర్వదించి మరోసారి ముఖ్యమంత్రి చేయాలని కోరారు. రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందని, మరిన్ని సంక్షేమ కార్యక్రమాలు జరగాలంటే ప్రభుత్వానికి మద్దతు పలకాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా పోర గ్రామం పరిధిలోని ఓఎన్జిసి సిఎస్ఆర్ నిధులు 50 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించిన వాటర్ ట్యాంక్‌ను పొన్నాడ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తూర్పు డెల్టా చైర్మన్ యేడిద చక్రపాణిరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో కూడిన విద్య అవసరం

**విశాలాంధ్ర -ఆలమూరు :** ప్రతి విద్యార్థికి క్రమశిక్షణతో కూడిన విద్య అవసరమని ఆలమూరు ఎస్సై ఎల్.శ్రీను నాయక్ సూచించారు. ఆలమూరు మండలంలోని చెముడులంక శ్రీ షిరిడి సాయి విద్యానికేతన్ సంస్థల చైర్‌పర్సన్ ఉమారాణి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన, బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 9 నుంచి 14 వరకు జరిగే క్రీడోత్సవాలను గురువారం ఎస్సై శ్రీను నాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతో పాటు వ్యాయామం ముఖ్యమని ఆరోగ్యంగా ఉండటంతో పాటు చదువును అలవర్చుకుని సమన్వయంతో ముందుకు సాగాలని ఆయన విద్యార్థులకు సూచించారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులు చేసిన పలు నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టు కున్నాయి. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్‌తో ఆరోగ్యం

**విశాలాంధ్ర - సామర్లకోట :** అచ్చంపేట ఆయుష్ ఆయుర్వేద వైద్య నిపుణులు డాక్టర్ ఆలీ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆయుర్వేద వైద్యంపై అవగాహన కల్పించారు. శుక్రవారం ధన్వంతరి జయంతిని పురస్కరించుకుని ఆయుర్వేద దేను ఘనంగా నిర్వహిస్తున్నట్లు డాక్టర్ ఆలీ తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అచ్చంపేట ఆయుష్ వెల్నెస్ సెంటర్‌ను ఈ మధ్యకాలంలో ప్రభుత్వ నిధులు, దాతల సహకారంతో సుమారు 7 లక్షలతో అభివృద్ధి చేశామని అన్నారు. ఈ ఆయుర్వేద ఆసు పత్రిలో పంచకర్మ ట్రీట్మెంట్ నిర్వహిస్తున్నామని, యోగా క్లాసులు నిర్వహిస్తున్నామని ఇప్పటికే ఈ ఆసుపత్రికి రాష్ట్ర స్థాయిలో ప్రత్యేకమైన గుర్తింపును తీసుకు రావడం జరిగిందని అయన తెలియజేశారు. ఆయుష్ ఆసుపత్రిని జిల్లాలోనే కాక రాష్ట్రస్థాయిలో గుర్తింపు తీసుకువచ్చిన వైద్య సిబ్బందిని పలువురు రాజకీయ నాయకులు, ఉన్నతాధికారులు ప్రశంసిస్తున్నారు.

## ఆత్రేయపురం మండలంలో 'పల్లెకు పోదాం'

**విశాలాంధ్ర - ఆత్రేయపురం :** మండలం కేంద్రం మెర్లపాలెం గ్రామ సచివాలయంలో గురువారం సంక్షేమ పథకాల బోర్డు ఆవిష్కరణ, ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమం ఇఓ(పిఆర్,ఆర్‌డి) డి. శ్రీనివాసరావు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జెడ్‌పిటిసి సభ్యులు బోణం సాయిబాబా, ఎంపీడీఓ నాతి బుజ్జి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ముదునూరి రామరాజు, ఆప్కాస్ డైరక్టర్, కప్పల శ్రీధర్, మండల వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్, కమునూరి శ్రీనివాసరాజు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరణ చేసారు. ఈ సమావేశంలో ఎంపిడిఓ నాతి బుజ్జి మాట్లాడుతూ ప్రభుత్వం నుంచి మెర్లపాలెం గ్రామంలో ప్రతీ ఇంటికీ డీబీటీ, నాన్ డీబీటీ విధానంలో ప్రభుత్వం ఏపి పథకాలు అమలు చేసిందో ప్రజలకు తెలియజేసారు. ఒకవేళ అర్హత ఉండి ఎవరికైనా పథకాలు అందకపోతే వారికి అందే ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్ క్లినిక్‌ల కోసం ప్రభుత్వం ఎంత ఖర్చు చేసిందో వివరించారు. ఈ కార్యక్రమంలో జంపన సుబ్బరాజు, త్రిమూర్తులు, గంటి నాగేశ్వరరావు, నార్కెడిమిల్లి గ్రామ సర్పంచ్ పాలా నాగేశ్వరరావు, కొల్లి శ్యాంసన్, పంచాయతీ కార్యదర్శి, వై.విజయ్, గ్రామ సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, ప్రజలు, గృహసారథులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు పల్లంట్ల విద్యార్థులు

**విశాలాంధ్ర-దేవరపల్లి:** ఎస్‌జిఎఫ్ 67వ అంతర్ జిల్లాల ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరులో జరిగింది. పల్లంట్ల జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులు నుండి బి. నాగ వెంకట్, కె.బలరాం టి. సంతోష్, ఎ. ప్రీతం, బి. శాలిని, ఎ. దీపిక, దేవరపల్లి ఆనంద్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న బి. భవాని ఎంపికయ్యారు. వీరిలో టి. సంతోష్ ,బి. భవాని డిసెంబర్ నెలలో అండమాన్ నికోబార్ లో జరిగే జాతీయ స్థాయిపోటీలకు ఎంపికయ్యారు. వీరికి శిక్షణ ఇచ్చిన పిడిఓ రామకృష్ణంరాజు ప్రధానోపాధ్యాయురాలు ఈ వరలక్ష్మి ఫస్ట్ అసిస్టెంట్ ఎం వివి సూర్యనారాయణ గోపాలపురం ఏఎంసీ చైర్మన్ జి. జనార్ధన్‌రావు, సొసైటీ అధ్యక్షులు, వైసిపి నాయకులు కూచిపూడి వీర వెంకట సత్యనారాయణ, సతీష్, సర్పంచ్ నూతలపాటి వెంకటరమణ, ఎంపీటీసీ రాయుడు వెంకట్రావు ఆనందం వ్యక్తం చేసి వీరిని అభినందించారు

## అభివృద్ధి పథకాలు అందించిన ఘనత జగన్‌దే

**విశాలాంధ్ర-దేవరపల్లి:** ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలు అర్హులందరికీ పూర్తిస్థాయిలో అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దేనని దేవరపల్లి ఎంపీపీ కేవీకే దుర్గారావు పేర్కొన్నారు. దేవరపల్లి మండలం దుద్దుకూరులో గ్రామ సచివాలయం వద్ద గురువారం ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. సర్పంచ్ బొంత నాగమణి అధ్యక్షతన జరిగిన సమావేశంలో దుర్గారావు మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల నుండి రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు సమానంగా చేసి చూపించిన ఘనత ముఖ్యమంత్రిదేనని అన్నారు. బడుగు, బలహీన వర్గాలకు అనేక పథకాలు ప్రవేశపెట్టి వారి ఆర్థిక పరిస్థితిని మరింత మెరుగుపరిచారని తెలిపారు. దుద్దుకూరు వన్ సచివాలయ పరిధిలో పదివేల వంద మందికి సుమారు 30 కోట్ల రూపాయలు అందించినట్టు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొంత నాగమణి, సొసైటీ అధ్యక్షుడు రామకృష్ణ, గోపాలపురం ఏఎంసి చైర్మన్ జి.జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**విశాలాంధ్ర - అనపర్తి :** ప్రభుత్వ ఆసుపత్రిలో డెలివరీ కేసుల సంఖ్య పెంచాలని, సాధారణ క్యాన్పులు జరగడానికి చేయవలసిన ఎక్సర్‌సైజులను గర్భిణీ స్త్రీలకు గైనకాలజిస్టు వివరించాలని జిల్లా వైద్య సేవల సమన్వయ అధికారి డాక్టర్ ఎం. సనత్ కుమారి ఆదేశించారు. గురువారం అనపర్తి ఏరియా ఆసుపత్రిని సనత్ కుమారి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గుర్రెడ్డి, అభివృద్ధి కమిటీ సభ్యులు కేబివిఎస్ఎన్ రెడ్డి (బాల) బొబ్బిలి శంకర్, ఆస్పత్రి వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాల అమలుకు జగనే కావాలి

**విశాలాంధ్ర - నిడదవోలు :** పేద, అణగారిన ప్రజలకు ప్రస్తుతం అందుతున్న సంక్షేమ పథకాలు అమలు జరగాలంటే రాష్ట్రంలో తిరిగి జగన్మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని నిడదవోలు శాసన సభ్యులు జి.శ్రీనివాస నాయుడు అన్నారు. మండలంలోని కోరుమామిడిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే జి. శ్రీనివాస్ నాయుడు వైయస్సార్ సిపి జెండాను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ నాయుడు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అమలు కాకపోవడంతో ఎందరో పేద ప్రజలు ఆర్థిక ఇబ్బందులకు గురయ్యారన్నారు. రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి చేపట్టిన నాటి నుండి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను 100% అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబటి గోపమ్మ, జెడ్పీటీసీ కొయ్యే సూరిబాబు, ఎంపీపీ తిరుమళ్ళ భాగ్యలక్ష్మి, వైస్ ఎంపీపీ కానుబోయిన ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సచివాలయాల్లో పథకాల డిస్‌ప్లే బోర్డు

**విశాలాంధ్ర - కరప :** ప్రభుత్వం అమలు చేసిన వివిధ సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియపరిచేందుకు గ్రామపంచాయతీ సచివాలయాలలో డిస్‌ప్లే బోర్డులను పెట్టినట్టు పంచాయతీ విస్తరణ అధికారి సలాది శ్రీనివాసరావు తెలిపారు. కరప మండలం అరట్లకట్ట గ్రామ పంచాయతీలో సర్పంచ్ గోపి సచివేని అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి మండల అధ్యక్షురాలు పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు, జడ్పిటిసి వై. సుబ్బారావు పాల్గొని డిస్‌ప్లే బోర్డులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరోసారి సీఎంగా ఎందుకు కావాలంటే ప్రజలకు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, సామాజిక న్యాయం, చేస్తున్నందున ఏపీ ప్రజలకు సీఎం జగన్ మోహన్ రెడ్డి అవసరం ఎంతైనా ఉందని పేర్కొన్నారు. పంచాయతీ కార్యదర్శి వి సునీల్ కుమార్, మండల కన్వీనర్ కాదా వెంకటేశ్వరరావు, అరట్లగట్ట గ్రామ అధ్యక్షుడు చోడగం సూరిబాబు, బొడ్డటిపాలెం గ్రామ సర్పంచ్ వి శ్రీనుబాబు, చల్ల కామేశ్వరి, కోట వెంకటేశ్వరరావు, నక్క గంగాధర్ వినుకొండ విశాలాక్షి వాలంటీర్లు సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కార వేదిక లోక్ అదాలత్

**విశాలాంధ్ర - పిఠాపురం టౌన్ :** కోర్టులో పెండింగ్ కేసుల పరిష్కార వేదిక లోక్ అదాలత్ అని పిఠాపురం 12వ అదనపు జిల్లా జడ్జి వాసంతి అన్నారు. గురువారం పిఠాపురం కోర్టుల ఆవరణలో జరిగిన న్యాయ సేవా దినోత్సవ కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఏళ్ల తరబడి కోర్టులో పెండింగ్ ఉన్న కేసులు పరిష్కారానికి లోక్ అదాలత్ సరైన మార్గమని సూచించారు. బడుగు, బలహీన వర్గాల వారికి ఎస్సీ, ఎస్టీ, స్త్రీలు, వికలాంగులకు ఉచిత న్యాయం కోర్టు ద్వారా పొందవచ్చని తెలియజేశారు. ఆదాయం తక్కువ ఉన్నవారు ఉచిత న్యాయం పొందవచ్చునని సూచించారు. సీనియర్ సివిల్ జడ్జి మాధవి మాట్లాడుతూ ఏమైనా సమస్యలు వచ్చినప్పుడు స్థానికంగా పరిష్కరించుకుని అక్కడ పరిష్కారం కాని అత్యవసర సమయంలో మాత్రమే కోర్టును ఆశ్రయించాలని తెలిపారు. లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం పొందవచ్చని తద్వారా ఖర్చులు, కాలయాపన లేకుండా, మీ వాజ్యం కోర్టులో పరిష్కారం అవుతుందని అన్నారు. అనంతరం కోర్టు హాల్ నుండి స్థానిక ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు చట్టాలపై అవగాహన కల్పిస్తూ కరపత్రాలు పంచుతూ ర్యాలీ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజారావు, జిల్లా కోర్టులు ఏపిపి ఏకే వై రెడ్డి, ఏజిపి శాఖ నాగేశ్వరరావు, ఎస్ఎం ఆలీ, బివిఎస్ఎన్ రాజు, బాదం ఈశ్వర్ బాబు, ముమ్మిడి శ్రీను, రెడ్డిపల్లి సీతన్న కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ

**విశాలాంధ్ర - అనపర్తి :** స్థానిక ఎర్ర కాలువ వంతెన వద్ద గురువారం సిఐ శివ గణేష్ ఆధ్వర్యంలో ఎస్ఐ జగన్మోహన్ రావు, సిబ్బందితో కలిసి విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా విశాలాంధ్రతో సిఐ శివ గణేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి వాహనానికి సంబంధించిన అన్ని ధ్రువ పత్రాలు కలిగి ఉండాలని సూచిం చారు. నిబంధనలు ఉల్లంఘించిన వారికి జరిమానా విధిస్తామని, మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లాల్సి వస్తుందని సిఐ హెచ్చ రించారు. నిబంధన లకు విరుద్ధంగా వాహనాల నడుపుతున్న మైనర్లకు కౌన్సిలింగ్ ఇచ్చి వదిలేసినట్టు శివ గణేష్ చెప్పారు.

**CHANE OF NAME**

I PUTCHAKAYALA DANALAXMI (Old Name) wife of PUTCHA KAYALA BHASKARA RAO, D/No. 3-84, indira nagar, atlapadu East Godavari district, AP. My name has been changed to **PUCHAKAYALA DHANALAKSHMI (New Name)** Henceforth I will be known as **PUCHAKAYALA DHANA LAKSHMI for all purposes.**

## ఐసిటిసి కేంద్రాన్ని పరిశీలించిన డాక్టర్ వసుంధర

**విశాలాంధ్ర - నిడదవోలు :** నిడదవోలు సామాజిక ఆరోగ్య కేంద్రంలోని క్షయ వ్యాధి, హెచ్ఐవి చికిత్స కేంద్రాన్ని తూర్పుగోదావరి జిల్లా లెప్రసీ ఎయిడ్స్ అండ్ టీబీ కంట్రోల్ ఆఫీసర్ డాక్టర్ ఎన్.వసుంధర గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో క్షయ వ్యాధి నిర్ధారణకు జరిగే కళ్లె పరీక్షలు, ల్యాబ్ పరీక్షలు, టీబీ చికిత్స రికార్డులను వ్యాధిగ్రస్తులకు అందజేస్తున్న మందులను పరిశీలించారు, అనంతరం క్షయ వ్యాధిగ్రస్తుల ఇళ్లకు క్షేత్రస్థాయి పరిశీలనకు వెళ్లి సిబ్బంది అందిస్తున్న చికిత్స విధానం, మందులు వివరాలను అడిగి తెలుసుకున్నారు. హెచ్ఐవికి సంబంధించిన రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌సి సూపరింటెండెంట్ డాక్టర్ ఏవీ ఆర్ఎస్ తాతారావు, ఎంపిహెచ్ఎస్.వీర్రాజు, ఎస్ టి.ఎల్.ఎస్.భీమరాజు, రత్నకుమారి, ఎల్.టి. రాజ్ కుమార్, ఐసిటిసి కౌన్సిలర్ గ్రేసీ ప్రమోదకుమారి, డీ. పీ.ఎం. ఒ. మోషే, ట్రీట్మెంట్ యూనిట్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జవహర్‌కు సమన్లు జారీ

**విశాలాంధ్ర-కొవ్వూరు :** అమరావతి రాజధాని ఉద్యమ సమయంలో జవహర్ పై పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసుకు సంబంధించి కోర్టుకు హాజరు కావాలని మాజీ మంత్రి కె.ఎస్ జవహర్ కు సమన్లు జారీ చేశారు. గురువారం జవహర్ ఇంటి వద్ద స్థానిక పోలీసులు జవహర్‌కు సమన్లను అందించారు. జగన్మోహన్ రెడ్డి పాలనలో భావవ్యక్తీకరణ స్వేచ్ఛ, నిరసన తెలిపే స్వేచ్ఛ కూడా లేకుండా పోయిందని జవహర్ అన్నారు. పోలీసులు ఇచ్చిన సమన్లు ప్రకారం కోర్టుకు హాజరవుతానని ఆయన పేర్కొన్నారు.

## బల్లిపాడులో జాబ్‌మేళా ప్రారంభించిన తానేటి వనిత

**విశాలాంధ్ర - తాళ్ళపూడి :** తాళ్లపూడి మండలం బల్లిపాడులో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా జాబ్‌మేళాకు రాష్ట్ర హోం, విపత్తుల నిర్వహణ శాఖ మంత్రి డాక్టర్ తానేటి వనిత ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బల్లిపాడులో కాకర్ల రామయ్య కళ్యాణమండపంలో జాబ్ మేళాను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ జాబ్‌మేళాలు నిర్వహించి, స్థానిక నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామన్నారు. ఈ జాబ్‌మేళాలో 24 కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నారని, నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం మానవత సంస్థ హోంమంత్రిని శాలువాతో సన్మానించి మెమొంటోను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయ కులు, మానవత సేవా సంస్థ ప్రతినిధులు, వివిధ కంపెనీల ప్రతినిధులు, నిరుద్యోగ యువత పాల్గొన్నారు.

## విద్యార్థులు చట్టాల పట్ల అవగాహన కలిగి ఉండాలి

**విశాలాంధ్ర -కొవ్వూరు :** విద్యార్థులు రాజ్యాంగం, చట్టాలు తదితర వాటిపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తొమ్మిదో అదనపు జిల్లా జడ్జి ఎన్. శ్రీనివాసరావు అన్నారు. కొవ్వూరు అభ్యాస విద్యాసంస్థలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. సదస్సులో విద్యార్థులకు చట్టాల పట్ల అవగాహన కల్పించారు. చట్టాలను అతిక్రమించి ఎవరైనా ప్రవర్తిస్తే వారు శిక్షార్హులు అవుతారని వారు పేర్కొన్నారు. విద్యార్థులు శిక్షార్హులైతే వారి భవిష్యత్తుకు అది అవరోధంగా మారుతుందని అన్నారు. ఈ సదస్సులో న్యాయమూర్తులు ధర్మారావు, బాలా త్రిపుర సుందరి, జి. సాయికృష్ణ, కళాశాల కరస్పాండెంట్ అధ్యాపకులు పాల్గొన్నారు.

## షుగర్ పట్ల మరింత అవగాహన కలిగి ఉండాలి

**విశాలాంధ్ర-కొవ్వూరు :** శీతాకాలం ప్రవేశించినందున షుగర్ వ్యాధి గ్రస్తులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని కొవ్వూరు లయన్స్ క్లబ్ అధ్యక్షులు కలగర వెంకట్రావు అన్నారు. కొవ్వూరు బస్టాండ్ సెంటర్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో షుగర్ వ్యాధి నిర్ధారణ మాసోత్సవం సందర్భంగా ఈ నెలలో నాలుగు సార్లు కొవ్వూరు పట్టణంలో షుగర్ వ్యాధి నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. రోజువారి పని చేసే కార్మికులు, జట్టు కార్మికులు, ఆటో రిక్షా డ్రైవర్లు తదితర రంగాలలో పనిచేసే వారికి షుగర్ నిర్ధారణ పరీక్షలు చేశారు. షుగర్ లేదనుకుని తిరిగే కొంత మందికి షుగర్ ఉందని నిర్ధారించి తగు జాగ్రత్తలు సూచించారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల ప్రతిభ

**విశాలాంధ్ర - సీతానగరం:** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు ప్రతిభచూపారు. సీతానగరం గ్రామంలోని పువ్వాడ అచ్చమాంబ మెమోరియల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాజమండ్రిలో జరిగిన 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా స్థాయి పోటీలలో 9వ తరగతి విద్యార్థినులు రెష్మా సాహితీ, హారిక ఈ నెల 29,30 తేదీలలో గుంటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని హెచ్ ఎం వీరభద్రరావు తెలిపారు. దీనిలో సైన్స్ పర్యావరణ సమతుల్యత లో భాగంగా సీతాకొకచిలుకలు గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వాటి ప్రభావం, పెరుగుదల అనే అంశం పై ప్రయోగం రూపొందించారని వీరికి గైడ్ టీచర్ గా ఇజ్జిన తమ్మయ్య వ్యవహరించారని అన్నారు. ఈ విద్యార్థులను గ్రామ సర్పంచ్ కొండ్రపు ముత్యాలు, విద్యాకమిటీ సభ్యులు, జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ కె. సతీష్ బాబు, ఇతర ఉపాధ్యాయులు అభినందించారు.

## దివ్యాంగులకు సహాయం

**విశాలాంధ్ర - తాళ్ళపూడి :** చిడిపి గ్రామంలోని దేవోక్తి చిడిపి సోషల్ సర్వీస్ ద్వారా మరో సేవ కార్యక్రమం నిర్వహించారు. 10,000 వేల రూపాయలు విలువ చేసే 3 జతలు క్రచ్చెర్స్,5 వాకర్ లు వికలాంగులైన పోలవరం మండలం పట్టిసీమ గ్రామానికి చెందిన బుల్లిరాజు ,కొవ్వూరు మండలోని బ్రిడ్జి పేటకు చెందిన లక్ష్మి ,గోపాలపురం మండలం యర్రవరం గ్రామానికి చెందిన రాణి, పంగిడి గ్రామానికి చెందిన సత్యవతిలకు ఇంటి వద్దకు వెళ్లి అందజేశారు. ఆర్థికసహాయం చేసిన వారిలో జోడాల వెంకటేశ్వరరావు, టీచర్ సునీత, దాస్ కళ్యాణి, పద్మ, శాంతి, సుభాషిణి వున్నారు. కృత్రిమ అవయువాలు, వాకర్లు, క్రచ్చెర్స్ కావలసినవారు 9391089381 నంబర్ని సంప్రదించ వలసినదిగా కోరారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి

**విశాలాంధ్ర-పెదవేగి:** గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు దెందులూరు శాసనసభ్యులు కొఠారు అబ్బయ్య చౌదరి తెలిపారు. గురువారం కొప్పాక గ్రామంలో పల్లె బాట పట్టారు. ఈ సందర్భంగా అబ్బయ్య చౌదరి మాట్లాడుతూ పల్లె సీమలను స్వర్గ సీమలుగా పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసి పల్లెల లో నివసించే రైతుల దగ్గరనుండి పేద, బడుగు, బలహీన వర్గాలకు, విద్యార్థుల, మహిళల, వృద్ధుల, అభివృద్ధికి ముఖ్యమంత్రి జగన్ అందించిన సంక్షేమ పథకాలను పల్లెకు పోదాం కార్యక్రమంలో ప్రజలకు వివరించారు.పల్లెలే పంచాయతీలకు పట్టుగొమ్మల న్నారు. గ్రామాలలో ప్రజలకు విద్య, వైద్య సౌకర్యాలను మెరుగుపరిచామన్నారు. రైతు లకు శాశ్వత భూ యాజమాన్యపు హక్కు కల్పించిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దే నన్నారు.ఈ కార్యక్రమంలో కొప్పాక సొసైటీ చైర్ పర్సన్ చల్లగొళ్ల వెంకటేశ్వరరావు (భూస్వామి), వైసిపి నాయకులు పర్వతనేని నాగయ్య,జానం పేట బాబు,పెదవేగి తహసీల్దార్ నల్లమెల్లి నాగరాజు,ఎంపిడిఓ గంజి రాజ్ మనోజ్, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**విశాలాంధ్ర -భీమవరం:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ దినోత్సవం సందర్భంగా డి.ఎన్.ఆర్ లా కళాశా లలో మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో లా విద్యార్థులకు లా కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రఘురాం అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహిం చారు. ముఖ్య అతిథిగా విచ్చేసిన సీనియర్ సివిల్ జడ్జి బి. అప్పల స్వామి మాట్లాడుతూ 1987 లో ప్రజా ప్రయోజనాల కొరకు ఏర్పడిన న్యాయ సేవాధికార సంస్థ ముఖ్యోద్దేశం అయిన లోక్ అదాలత్, ఉచిత న్యాయ సహాయం, న్యాయ విజ్ఞాన సదస్సులు వీటి ద్వారా కక్షిదారులకు కలిగే ఉపయోగాలు మరియు నల్సా 10 స్కీముల గురించి వివరించారు. లా విద్యార్థులు వారి వారి గ్రామాలలో వీటి ప్రాధాన్యతను వివరించాలని ఆయన తెలిపారు. 2022 నవంబర్ నుంచి 2023 అక్టోబర్ వరకు నిర్వహించిన 4 జాతీయ లోక్ అదాలత్ 2 ప్రత్యేక లోక్ అదాలత్ ల ద్వారా 619 క్రిమినల్ కేసులు, 155 సివిల్ కేసులు, 145 ప్రి లిటిగేషన్ కేసులు, 2450 బెంచ్ కోర్ట్ కేసులు మొత్తం 3225 రాజీ చేసినట్లు, 6 కేసులలో ఉచిత న్యాయ సహాయం అందించినట్లు, 73 న్యాయ విజ్ఞాన సదస్సులు నిర్వహించినట్లు, 50 వివిధ గ్రామాలలో పారా లీగల్ వాలంటీర్ ల ద్వారా లోక్ అదాలత్ ఉపయోగం గురించి ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ కె. రఘురాం మాట్లాడుతూ కళాశాల తరపున గ్రామ స్థాయిలో చట్టాల పై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి బార్ అసోసియేషన్ కార్యదర్శి రమేశ్ బాబు ,డి.ఎస్.పి జి. వి పైడేశ్వరారావు, భీమవరం 2వ పట్టణ సీ.ఐ జి.శ్రీనివాస్,డి.ఎన్.ఆర్ కళాశాల కో ఆర్డినేటర్ ఎమ్. కృష్ణం రాజు, వైస్ ప్రెసిడెంట్ జి. పాండు రంగ రాజు, చెల్లబోయిన రంగారావు, అధ్యాకులు, ప్యానల్ లాయర్లు సుధీర్, లోకేష్, రవి కిరణ్ , అంబేద్కర్, విద్యార్థులు పాల్గొన్నారు. కళాశాల వారు నిర్వహించిన వక్తృత్వ పోటీలో గెలుపొందిన విద్యార్థులకు ప్రశంసపత్రాలను న్యాయమూర్తి చేతుల మీదుగా అందజేసినారు

## అంగన్వాడీ పోస్టులకు ఇంటర్వ్యూలు

**విశాలాంధ్ర-ఏలూరు:** ఏలూరు డివిజన్ పరిధిలోని ఏలూరు అర్బన్, పెదపాడు, పెదవేగి, దెందులూరు, భీమడోలు, ఉంగుటూరు, నిడమర్రు,కైకలూరు, మండవల్లి, ముదినేపల్లి, కలిదిండి కిసంబంధించిన అంగన్వాడీ ఆయా, మినీ అంగన్వాడీ వర్కర్, ప్రమోషన్ కింద నియమకనికి గురువారం ఏలూరు ఆర్డిఓ కార్యాలయంలో ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీటిలో మొత్తం 33 పోస్టులకు 48 మంది హాజరైనట్లు తెలిపారు. 28 అంగన్వాడి ఆయా పోస్టులకు 43 మంది, ఒక మినీ అంగన్వాడీ వర్కర్ పోస్టుకు ఒకరు , ప్రమోషన్ కింద నాలుగు పోస్టులకు నలుగురు హాజరైనట్లు ఆర్డిఓ తెలిపారు.ఈ ఇంటర్వ్యూల్లో ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలితోపాటు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కెవిఎల్ పద్మావతి, డిఐఓ యం. నాగేశ్వరరావు, సిడిపిఓలు పద్మావతి, రాజశేఖర్,ఆనంద్, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు కొనసాగాలంటే మళ్ళీ జగనే కావాలి

**విశాలాంధ్ర-టి నరసాపురం:** వైసీపీ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగాలంటే రాష్ట్రానికి మళ్ళీ జగనే ముఖ్యమంత్రి అవ్వాలని జెడ్పీటీసీ సభ్యులు సామంతపూడి బాల సూర్యనారాయణ రాజు (సూరిబాబు) అన్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా జగన్ ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా టి నరసాపురం సచివాలయం 2 వద్ద ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సూరిబాబు చేతుల మీదుగా సచివాలయం పరిదిలో ప్రభుత్వ పథకాల బోర్డులను గురువారం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలో 99శాతం అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతిఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందిస్తున్నామన్నారు. వైసిపి ప్రభుత్వం ద్వారా ప్రజలకు అందిన పథకాలపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కుటుంబాన్ని సందర్శించి ప్రభుత్వ ఫతకాలు అందని వారిని గుర్తించాలని, ఫథకాలు అందిన వారికి మళ్ళీ వైసిపి ప్రభుత్వం ఎందుకు రావాలో వివరించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మోదుగు సునంద, వైసిపి నాయకులు దేవరపల్లి ముత్తయ్య, మండల యూత్ అధ్యక్షులు కన్నం సర్వేశ్వరరావు, ఉమ్మడి తేజ, ఎంపిటిసి నార్లపాటి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఆరు గంటల పాటు విద్యుత్ సరఫరా నిలుపుదల

**విశాలాంధ్ర-ఉంగుటూరు :** ఉంగుటూరు మండలం నాచుగుంట శివారు యర్రమళ్ళ 33 కెవి ఫీడర్ చెట్లు కొట్టడం వలన శుక్రవారం ఏడు గంటల నుండి మధ్యాహ్నం ఒంటిగంట వరకు విద్యుత్ సరఫరా నిలుపుదల చేస్తామని విద్యుత్ ఏఈ శ్రీరామ్ గురువారం తెలిపారు. యర్రమళ్ళ, చేబ్రోలు, ఉంగుటూరు సబ్‌స్టేషన్ పరిధిలో కరెంటు ఉండదని శ్రీరామ్ తెలిపారు. ఈ విషయాన్ని ఆయా గ్రామాల విద్యుత్ వినియోగదారులు గ్రహించాలన్నారు.

## రాష్ట్ర సర్వతోముఖాభి వృద్ధి బాబుతోనే సాధ్యం

**విశాలాంధ్ర-టి నరసాపురం:** రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం అని తెలుగు దేశం పార్టీ పోలవరం నియోజకవర్గ ఇన్‌చార్జి బొరగం శ్రీనివాసులు అన్నారు. టి నరసా పురంలో బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం తెలుగు దేశం పార్టీ మినీ మేనిఫెస్టో ప్రజలకు వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తే 18 ఏళ్ళు నిండిన మహిళలకు ఆడబిడ్డ నిధి ద్వారా నెలకు 15 వందలు,తల్లికి వందనం పథకం ద్వారా విద్యార్థులకు 15వేలు, దీపం పథకం ద్వారా ఉచితంగా 3గ్యాస్ సిలిండర్లు, అన్నదాతలకు ఏడాదికి 20 వేలు,నిరుద్యోగులకు నెలకు 3 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శులు జయ్యవరపు శ్రీ రామమూర్తి,శీలం వెంకటేశ్వరరావు, టిడిపి మండల అధ్యక్షులు నాయుడు రామకృష్ణారావు గౌడ్, నల్లూరి వెంకట చలపతి రావు , తోట లక్ష్మీనారాయణ, వాసిరెడ్డి మోహన్ రావు, సందేపూడి సాయి,పిన్నమనేని మధు, పెద్దిన సత్యనారాయణ,జోనుబోయిన సోంబాబు, కొండపల్లి రవి, అనుమోలు శ్రీనివాస రావు, కొరివి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## మట్టి ఖర్చులకు పదివేలు అందజేత

**విశాలాంధ్ర- ఉంగుటూరు:** ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామంలో ఇటీవల చనిపోయిన గూటల రమణకు వైఎస్సార్ బీమాలో మట్టి ఖర్చు నిమిత్తం పదివేల రూపాయలు వారి కుమారుడుకి గురువారం అందచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కర్ణం బుజ్జి, మండల వైసీపీ యూత్ అధ్యక్షులు ఆకుల రాజా, సెక్రటరీ క్రాంతి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఇ. సామ్యేలు, వలంటీర్ ఝాన్సీ పాల్గొన్నారు.

# వైద్య సహాయం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

### జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి

**విశాలాంధ్ర-భీమవరం:** వైద్య సహాయం అందించడంలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు ఉంటాయని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి హెచ్చరించారు. గురువారం స్థానిక కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మాతృ, శిశు మరణాలపై జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లాలో సంభవించిన మాతృ, శిశు మరణాలపై సంబంధిత సిబ్బందిని క్షుణ్ణంగా విచారించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది సరైన సమయంలో వైద్య సహాయం అందించడంలో శ్రద్ధ కనపర్చకపోవడం కనిపిస్తుందన్నారు. గర్భం దాల్చిన నాటి నుండి, ప్రసవం కోసం ఆసుపత్రిలో చేర్పించడం, ప్రసవం అనంతరం తల్లి, బిడ్డలకు వైద్య సహాయం అందించే క్రమంలో ఏ విధమైన అలసత్వం వహించరాదన్నారు. ఈ సంవత్సరం జూలై నుండి సెప్టెంబర్ వరకు రెండో త్రైమాసికంలో నమోదైన మాతృ మరణాలకు హైపర్ టెన్షన్ ఒక కారణంగా ఉందన్నారు. ఎప్పటికప్పుడు బిపి వంటి బేసిక్ టెస్టులను నిర్వహించి వారికి మందులను అందజేయాలన్నారు. బిడ్డకు తల్లి పాలు ఎలా ఇవ్వాలి, ఇచ్చిన అనంతరం తీసుకోవాల్సిన జాగ్రత్తలపై బాలింతలకు ఐసిడిఎస్ సిబ్బంది ద్వారా అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రానున్న కాలంలో జిల్లాలో ఒక్క మాతృ, శిశు మరణాలు కేసు కూడా నమోదు కాకూడదని, వైద్య సహాయం అందించడంలో నిర్లక్ష్యం కనిపిస్తే కఠిన చర్యలు తప్పవని సంబంధిత సిబ్బందిని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశంలో డిఎం అండ్ హెచ్ ఓ, నెంబర్ కన్వీనర్ డాక్టర్ డి.మహేశ్వర రావు, డి ఐ ఓ, నోడల్ అధికారి డాక్టర్ దేవ సుధాలక్ష్మి, సభ్యులు డి సి హెచ్ ఎస్ డా.సూర్యనారాయణ, గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి కళ్యాణి, పీడియాట్రిషియన్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కలవరపెడుతున్న వాతావరణం

**విశాలాంధ్ర-మండవల్లి:** ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వస్తున్న తరుణంలో వాతావరణంలో మార్పులు రైతాంగాన్ని కలవర పాటుకు గురిచేస్తు న్నాయి. యంత్రాలతో పంటను మాసూలు చేసి ఆరబెట్టడానికి వాతా వరణం అనుకూలించదనే భయంతో తక్కువ ధరకు పచ్చి ధాన్యాన్ని అమ్ముతున్నారు. మరోవైపు కొద్దిపాటి వానలు, గాలులకు పంటచేలు ఎక్కడికక్కడే నేలవాలుతుండటంతో అన్నదాతకు నష్టం వాటిల్లుతోంది. మండలంలో ముందస్తుగా సాగుచేసిన అయ్యవారి రుద్రవరం, లింగాల గ్రామాల్లో సార్వా వరి కోతలు మొదలయ్యాయి. రబీగా అపరాలు సాగుచేయాల్సి ఉండటంతో యంత్రాలతో రైతులు కోతలు కోస్తున్నారు. ప్రభుత్వం ధాన్యానికి గిట్టుబాటు ధర ప్రకటించింది. క్వింటాలుకు ఎ. గ్రేడు రూ. 2203, బిగ్రేడుకు రూ.2183గా నిర్ణయించారు. దీనిప్రకారం 75 కేజీల బస్తాకు ఏ గ్రేడుకు రూ. 1652,బిగ్రేడెడకు రూ.1637 ఇవ్వాల్సి ఉండగా వ్యాపారులు రైతుల వద్ద పచ్చిధాన్యాన్ని రూ.1330 వరకు కొనుగోలు చేస్తున్నారు.ఒక్కోచోట ఒక్కో రకంగా ధర ఉంది. వాతావరణం అనుకూలంగా లేకపోవటంతో ఆరబెట్టడానికి వీలు కుదరక రైతాంగం తక్కువ ధరకు ధాన్యాన్ని అమ్ముతున్నారు. వర్షంవస్తే ధాన్యం పాడవు తుందని, కొనేవారు ఉండరని రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. కొందరు రైతులు మాత్రమే ప్రత్యేక ఏర్పాట్లు చేసుకుని ధాన్యాన్ని ఆరబెట్టేందుకు సన్నాహాలు చేసుకుంటున్నారు. మొత్తంమ్మీద వానలు నవంబరు నెలాఖరు వరకు రాకుండా ఉంటే సార్వా పంట రైతులకు పూర్తి స్థాయిలో దక్కుతుంది.

## చనుబండలో పల్లెకు పోదాం

**విశాలాంధ్ర-చాట్రాయి:** దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రి జగన్ కి దక్కిందని ఏపి కోఆపరేటివ్ యూనియన్ చైర్మన్ దేశిరెడ్డి రాఘవరెడ్డి కొనియాడారు. చాట్రాయి మండలం చనుబండ రెండవ సచివా లయం పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమాన్ని నిర్వహిం చారు. గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో సచివాలయం పరిధిలో జరిగిన సంక్షేమ పథకాల అమలు బోర్డును ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాల కాలంలో రెండవ సచివాలయంలో 6664 మందికి రూ.22 కోట్ల 23 లక్షల 59 వేల 50ను పంపిణీ చేసి ఒక చరిత్ర సృష్టించిన ఘనత జగన్ దే. అన్నారు. కార్యక్రమంలో చనుబండ ఈఓ పి ఆర్డి పొట్లూరు మురళీకృష్ణ, పంచాయతీ కార్యదర్శి శివ నాగరాజు, గ్రామపంచాయతీ సర్పంచ్ విస్సంపల్లి జ్యోతి, ఎంపీటీసీ సోనిఆనంద్, వైసీపీ చాట్రాయి మండల అధ్యక్షులు మిద్దె బాలకృష్ణ వైసీపీ సీనియర్ నాయకులు చెలికాని బాబ్జి, చనుబండ పిఎసిఎస్ మాజీ అధ్యక్షులు జల్లేపల్లి పరమేశ్వరరావు, మాజీ సర్పంచ్ వంకిణి వెంకటేశ్వరరావు, వైసిపి నాయకులు వనమా వాసు, ఉప సర్పంచ్ చిన్నబాబు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనకు జగనన్న పాలవెల్లువ

**విశాలాంధ్ర-టి నరసాపురం:** మహిళల ఆర్థిక స్వావలంబనకు జగనన్న పాలవెల్లువ దోహద పడుతుందని మక్కిన వారిగూడెం సొసైటీ చైర్ పర్సన్ పిన్నమనేని చక్రవర్తి తెలిపారు. స్థానిక ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో జగనన్న పాలవెల్లువ చెక్కులను గురువారం ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న పాలవెల్లువ ద్వారా 8 మంది మహిళలకు ఒక్కొక్కరికి 30 వేలు చొప్పున 240000 రూపాయల చెక్కులను పంపిణీ చేసినట్లు ఆయన తెలిపారు. ప్రభుత్వం గ్రామీణ ప్రాంత మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఇఓ యువివి సత్యనారాయణ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరంపై ప్రచారం

**విశాలాంధ్ర -ఉండి :** రాష్ట్రానికి జగన్ ఎందుకు అవసరం అనే కార్యక్రమంలో భాగంగా ఉండి గాంధీనగర్ వీధిలో వైసిపి నాయకులు గురు వారం ఇంటింటికి వెళ్లి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఉండి గ్రామ సర్పంచ్ కమతం సౌజన్య బెనర్జీ, ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి పార్టీలకతీతంగా పారదర్శకంగా సంక్షేమ పథకాలను అందించడమే కాకుండా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని వెంటనే వాటి పరిష్కారం చూపించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గొట్టుముక్కల కళ్యాణ్ వర్మ, మండల పార్టీ అధ్యక్షులు పెన్మత్స ఆంజనేయరాజు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, జిల్లా పార్టీ ప్రధాన కార్యదర్శి ఏడిద వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఓటు హక్కును పొందండి

**విశాలాంధ్ర - గోపాలపురం :** నాయకుల తలరాతను మార్చేది ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు మాత్రమే అని తాసిల్దార్ బి రవీంద్రనాథ్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ హై స్కూల్ నందు ఓటర్ జాబితా నమోదు,సవరణపై అవగాహన కార్యక్రమం పై ఆయన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి తహసిల్దార్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ రానున్న జనవరి నాటికి 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు పొందాలని సూచించారు. ఇప్పటికే ఓటు హక్కు పొందుకొని ఉన్నవారు ఫారం-6,6ఏ,6బి,7 ద్వారా విదేశాల్లో ఉన్నవారు సైతం ఓటు హక్కును పొందుకొనుటకు,ఓటును ఆధార్ కార్డుకు లింక్ చేసుకొనుటకుఈ కార్యక్రమం దోహదపడుతుందన్నారు. ఓటు హక్కు ద్వారా నిజాయితీ గలిగిన నాయకులను ఎన్నుకోవడానికి అవకాశం ఉందని ఆ దిశగా యువత ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. అనంతరం విద్యార్థినీ విద్యార్థులచే భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల డిప్యూటీ తహసిల్దార్ ఎస్. కృష్ణ, హెచ్ ఎమ్ సోమశేఖర్,విద్యార్థిని విద్యార్థులు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## యాళ్ల దొరబాబు పుట్టినరోజు వేడుకలు

**విశాలాంధ్ర - అమలాపురం :** జిల్లా బిజెపి అధ్యక్షుడు యాళ్ళ దొరబాబు పుట్టినరోజు సందర్భంగా గురువారం హైదరాబాదులో త్రిపుర గవర్నర్ నల్లు ఇంద్రసేనారెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ప్రత్యేకంగా కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే మానేపల్లి అయ్యాజీ వేమ పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి

**విశాలాంధ్ర - ఉప్పలగుప్తం :** ఉప్పలగుప్తం మండలం 2 పేరాయి చెరువులో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం, గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్ర మంలో నాలుగవ రోజు గురువారం మంత్రి పినిపే విశ్వరూప్ తనయుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ గెద్దం సంపద రావు, సర్పంచ్ కడిమి చిన్నవరాజు, మండల పార్టీ అధ్యక్షుడు బద్రి బాబ్జి, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ చీకట్ల కిషోర్, మండల సచివాలయ కన్వీనర్ కోటుం లోవరాజు, జగనన్న సేవాదళ్ జిల్లా ఉపాధ్యక్షుడు పేయ్యల రమణ, జిల్లా యువజన విభాగం ఓగూరి విజయకుమార్, వైయస్సార్ సీనియర్ నాయకులు మోటూరి సత్యం కాపు, ఎంపీడీవో కెవి ప్రసాద్, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.

## వలంటీర్లతో బస్సు యాత్ర

**విశాలాంధ్ర -ఉండ్రాజవరం:** తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యాలయం ఆదేశాల అనుసరించి గురువారం నిడదవోలు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యంలో మండలం లోని చివటం గ్రామంలో బాబు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆయన ఇంటింటికి వెళ్ళి, భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలను అందించారు. తొలుత ప్రజా వేదిక వద్ద నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ జగన్ మోహన్ రెడ్డి చేస్తున్న బస్సు యాత్ర తుస్సు యాత్ర అని విమర్శించారు, ప్రజలతో కాకుండా వాలంటీర్లతో ఆయన యాత్ర నిర్వహిస్తున్నారని ఎద్దేవా చేశారు. అనంతరం గ్రామంలో ఎన్టీఆర్, కాటన్ దొర, వంగవీటి మోహన రంగా విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉండ్రాజవరం మండలం టిడిపి అధ్యక్షులు సింహాద్రి రామకృష్ణ, ఎంపీటీసీ వేముల వెంకట సత్యనారాయణ, టిడిపి నాయకులు కుదప రమేష్, ఈడుపుగంటి పాండురంగారావు, చిలుకూరి దత్తుడు శ్రీనివాసు, దూలపల్లి జయరాజు, పాతూరి నరేంద్రబాబు, దీద్దే మధుబాబు, జన సేన పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జగన్మోహన్‌రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది

**విశాలాంధ్ర - కిర్లంపూడి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్ళీ ముఖ్యమంత్రి చేసుకోవలసిన అవసరం ప్రతి ఒక్కరి పైన ఉందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల చంటిబాబు అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో భాగంగా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వైస్సార్సీపీ జెండా ఆవిష్కరించి జండా పండుగ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటిబాబు మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ముఖ్యమంత్రి చేయని విధంగా ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల పథకాలు ప్రవేశపెట్టి అమలు చేయడమే కాకుండా, పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి లక్ష్యమన్నారు. మరిన్ని ప్రభుత్వ పథకాలు అమలు కావాలన్నా, రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందాలన్నా, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రానున్న ఎన్నికల్లో ముఖ్యమంత్రిని చేసుకోవాల్సిన చారిత్రక అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ తోట రవి, జెడ్పీటీసీ తోట గాంధీ, కిర్లంపూడి సొసైటీ అధ్యక్షుడు చదలవాడ బాబి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## చిల్లంగిలో బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారంటి

**విశాలాంధ్ర - కిర్లంపూడి :** కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు, జగ్గంపేట మాజీ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆదేశాలతో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ మహా శక్తి చైతన్య రథయాత్ర కార్యక్రమం నిర్వహించారు. దివంగత టిడిపి నాయకులు ప్రజాభిమాని కాళ్ళ దొంగబాబు కుమారుడు కాళ్ల వెంకటేష్, ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి రాష్ట్ర టిడిపి కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు, కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, క్లస్టర్ ఇంచార్జ్, కుర్ల చిన్నబాబు, తూము కుమార్, కంచుమర్తి రాఘవ హాజరై మహిళలతో కలిసి బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు గ్రామంలోని ఇంటింటికి వెళ్లి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్ అప్పలరాజు మాట్లాడుతూ రాబోయే తెలుగుదేశం ప్రభుత్వంలో ప్రతి కుటుంబానికి జరగబోయే లబ్ధి గురించి సవివరంగా వివరిస్తూ బాబు షూరిటీ-భవిష్యత్తు గ్యారెంటీ. రేపు రాబోయే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీని గెలిపించి చంద్రబాబుని ముఖ్యమంత్రిగా జ్యోతుల నెహ్రూని ఎమ్మెల్యేగా చేసుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో జగపతినగరం సర్పంచ్ మహేంద్రడ శ్రీలత, గుడాల రాంబాబు, మాదిరెడ్డి విజయలక్ష్మి సూరిబాబు, దిడ్డి చిట్టి బాబు, బుద్ధ జగదీష్, శరకణం వీరబాబు, సూరిశెట్టి సత్తిబాబు, బుద్ధ వెంకటరమణ, కర్రి అచ్యుత్, మండల మహిళా అధ్యక్షురాలు సూర్య కుమారి, అధిక సంఖ్యలో మహిళా శక్తి సభ్యులు పాల్గొన్నారు.

## చలో విజయవాడ జయప్రదం చేయండి

**విశాలాంధ్ర - పెద్దాపురం :** సీపీఎం ఆధ్వర్యంలో ఈ నెల 15వ తేదీన నిర్వహించే ఛలో విజయవాడ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్ పిలుపునిచ్చారు. మండలం లోని ఆర్బికొత్తూరు, ఆర్బిపట్నం, చినబ్రహ్మదేవం, అనూరు, జె తిమ్మా పురం, కట్టమూరు గ్రామాల్లో గురువారం సీపీఎం ప్రజా రక్షణ భేరీ యాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖర్ మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వస్తే గ్యాస్, పెట్రోల్ ధరలు తగ్గిస్తామని చెప్పి రెండు రెట్లు ధరలు పెంచిందన్నారు. ప్రజలపై భారాన్ని మోపుతూ కార్పోరేట్ సంస్థలకు రాయితీలు కల్పిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా చేపడుతు సీపీఎం ఉద్యమాల్లో ప్రతీ ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నీలపాల సూరిబాబు, సిరిపురపు శ్రీనివాస్, డి. క్రాంతికుమార్, కేదారి నాగు, సత్యనారాయణ. కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రాజమహేంద్రవరంలోని ఎంఎస్‌ఎంఈ లను డిజిటల్‌గా మారుస్తున్న జస్ట్‌డయల్

**విశాలాంధ్ర-రాజమహేంద్రవరం:** డిజిటలైజేషన్ , వ్యాపార సాధికారత దిశగా రాజమండ్రి ప్రయాణంలో జస్ట్‌డయల్ కీలక పాత్ర పోషించింది. నగరం యొక్క అభివృద్ధి చెందుతున్న ఎంటర్‌ప్రైజెస్ మరియు జస్ట్‌డయల్ యొక్క డిజిటల్ శక్తి మధ్య ఈ భాగస్వామ్యం వృద్ధి, ఆవిష్కరణ మరియు కనెక్టివిటీ పరంగా కొత్త శకానికి నాంది పలికింది. రాజమండ్రిలోని స్థానిక వ్యాపారాలు తమ డిజిటల్ ఉనికిని మెరుగుపరచు కోవడానికి మరియు పోటీతత్వ ల్యాండ్‌స్కేప్‌ను నావిగేట్ చేయడానికి ఈ ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించుకుంటున్నందున, జస్ట్‌డయల్ నగరంలోని వ్యవస్థాపకులతో కలిసి పని చేస్తూనే, డిజిటల్ సాధనాలతో వారికి సాధికారత కల్పిస్తోంది. జస్ట్‌డయల్ యొక్క దీర్ఘకాలిక ప్రభావాన్ని వెల్లడించిన , ది సన్ ఇంజినీరింగ్ ఎంటర్‌ప్రైజెస్ యజమాని నరేంద్ర మాట్లాడుతూ "మా సంస్థ 1970లో స్థాపించబడింది. 2015లో జస్ట్‌డయల్‌లో చేరినప్పటి నుండి, మేము వెనక్కి తిరిగి చూసుకోలేదు. ఈ ప్లాట్‌ఫారమ్ వివిధ ప్రదేశాల నుండి రిఫరెన్స్ లను అందించడంలో, మా పరిధిని విస్తరించడంలో కీలకపాత్ర పోషించింది. జస్ట్‌డయల్‌లో మా స్థానాన్ని నిలబెట్టుకోవడానికి మేము ఏటా పెట్టుబడి పెట్టడం కొనసాగిస్తున్నాము. ఎందుకంటే ఇది అసాధారణ ఫలితాలను తెస్తుంది మరియు మారుతున్న మార్కెట్ ట్రెండ్‌లతో మమ్మల్ని అప్‌డేట్ చేస్తుందన్నారు.

## 3 ఎఫ్ ఆయిల్ పామ్ గ్రీన్ ఫీల్డ్ ఆయిల్ ఫామ్ ప్రాసెసింగ్ మొదలు

**విశాలాంధ్ర-రాజమండ్రి :** భారతదేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ కంపెనీలలో ఒకటైన 3ఎఫ్ ఆయిల్ పామ్, రాష్ట్రంలోని రైతుల సుస్థిర అభివృద్ధి కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో తమ అవగాహన ఒప్పందపు సంతకాలకు కొనసాగింపుగా, ఆంధ్రప్రదేశ్‌లో భారతదేశం యొక్క మొట్ట ఇంటిగ్రేటెడ్ గ్రీన్‌ఫీల్డ్ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్‌కు శంకుస్థాపన చేసినట్లు ఈరోజు ప్రకటించింది. తూర్పుగోదావరి నల్లజర్ల మండలం అయ్యవరం గ్రామంలోని ఈ ఆయిల్‌పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్‌కు భూమిపూజ నిర్వహించారు. 3ఎఫ్ ఆయిల్ పామ్ ఎండి సంజయ్ గోయెంకా ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ కాంప్లెక్స్ కోసం రూ. 250 కోట్లు ను 3ఎఫ్ ఆయిల్ పామ్ పెట్టుబడి పెడుతుందన్నారు. ఇది 18 నెలల్లో పూర్తిగా ఇది పని చేసే అవకాశం ఉందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే ద్వారకా తిరుమల రోడ్డులో 75 ఎకరాల భూమిని కంపెనీ సేకరించిందని చెప్పారు.

## దేశం బాగుండాలంటే న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉండాలి

**విశాలాంధ్ర - ముమ్మిడివరం :** మండలలీగల్ సర్వీసెస్ కమిటీ చైర్మన్, జూనియర్ సివిల్ జడ్జి మహమ్మద్ రహంతుల్లా ఆధ్వర్యంలో నేషనల్ లీగల్ సర్వీస్ డే సందర్భంగా జూనియర్ సివిల్ జడ్జి కోర్టు హాలులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ న్యాయ వ్యవస్థకు సంబంధించి ప్రజలలో అవగాహన కల్పించడానికి వారి నైపుణ్యాలను పెంపొందించడానికి ప్రతి ఏటా నవంబర్ 9న న్యాయ సేవల దినోత్సవం జరుపుకుంటున్నామన్నారు. దేశం బాగుపడాలంటే న్యాయ వ్యవస్థ పటిష్టంగా ఉండాలని, అప్పుడే అందరికీ సమ న్యాయం జరుగుతుందని తెలిపారు. . అనంతరం జూనియర్ సివిల్ జడ్జి కోర్టు నుండి మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అడ్వకేట్ సభ్యులు, ముమ్మిడివరం రెవెన్యూ, పోలీస్ సిబ్బంది, గవర్నమెంట్ జూనియర్ కాలేజ్ విద్యార్థులు, జడ్పీ హైస్కూల్ విద్యార్థులు, ముమ్మిడివరం బార్ అసోసియేషన్ అధ్యక్షులు కేవీఎల్ వి ప్రసాద్ రావు, ఏజి పిటి శాంతి సుధ, సీనియర్ అడ్వకేట్ డి. ఆంజనేయులు, రెడ్డి సత్యనారాయణమూర్తి, డి. సత్యనారాయణ, ఎం. వెంకటేశ్వరరావు, ఆర్. మనీశ్వరరావు, ప్యానల్ అడ్వకేట్ రామకృష్ణరాజు, ఎ. వలియా బాబా, ఎం. ఆలీహసన్, ఎం. వెంకట్రావు, అడ్వకేట్ గుమస్తాలు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు సేవలందించాలి



**విశాలాంధ్ర - పెద్దాపురం :** గ్రామాల్లో వ్యవసాయ శాఖ విఏఏలు, వీహెచ్చీలు రైతులకు అందుబాటులో ఉండి సేవలందించాలని స్థానిక రైతు శిక్షణా కేంద్రం పీడీ పి.హరిబాబు అన్నారు. పాండవుల మెట్ట వద్ద ఉన్న రైతు శిక్షణా కేంద్రంలో గురువారం డీఆర్సీ ఏడిఏ మాధవీలత అధ్యక్షతన మండలంలోని ఆయా గ్రామాల వ్యవ సాయ సహాయకులు, ఉద్యాన సహాయ కులకు ఒక్కరోజు శిక్షణా తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా పీడీ హరిబాబు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్లో రైతులకు వరి కోతలు, ధాన్యం కొనుగోలు ప్రక్రియపై అవగాహన కల్పించాలన్నారు. ప్రతీ ఆర్‌బికె వద్ద ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల వివరాలు, వారికి అవసరమైన సలహాలు, సూచనలివ్వాల్సిన బాధ్యత వ్యవసాయ సహాయకులపై ఉందన్నారు. ఖరీఫ్‌లో ఆర్‌బికె వద్ద అందుబాటులో ఉన్న ఎరువులు, విత్తనాలు వంటి వాటిపైన అవగాహన కల్పించి రైతులకు అందుబాటులో సేవలందించాలని హరిబాబు అన్నారు. అనంతరం పలు అంశాలపై వారికి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఏడిఏ దైవకుమార్. ఏఓలు సంజయ్ కుమార్, జోకా అమృత, గాయత్రి, పద్మజ, విజయలక్ష్మిలతో పాటు ఆయా గ్రామాల విఏఏ, వీహెచ్‌ఎలు పాల్గొన్నారు.

## అర్హులైన అందరికీ సంక్షేమ పథకాలు

**విశాలాంధ్ర-కొవ్వూరు :** గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా 157వ రోజు కొవ్వూరు మండలం దొమ్మేరు గ్రామం సచివాలయంలో హోంమంత్రి డా.తానేటి వనిత పర్యటించారు. దొమ్మేరు 1,2 వ సచివాలయం లోని ఇంటింటికి తిరిగి సీఎం జగన్ గారు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి లబ్ధిదారులకు వివరించారు. అమ్మఒడి, చేయూత, ఆసరా, పెన్షన్లు, వసతి దీవెన, విద్యా దీవెన, రైతు భరోసా, ఇళ్ల స్థలాలు వంటి సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు ఎంతగానో ఉపయోగ పడుతున్నాయని హోంమంత్రి తానేటి వనిత స్పష్టంచేశారు. అదేవిధంగా గ్రామాల్లో ప్రజా సమస్యలను తెలుసుకొని పరిష్కరించాలని ఉద్దేశంతోనే సీఎం జగన్ గారు గడప గడపకు కార్యక్రమానికి శ్రీకారం చుట్టారని తెలిపారు. సీఎం జగన్ ఆదేశాల మేరకు కొవ్వూరు నియోజకవర్గంలో ప్రతి ఒక్కరినీ కలిసి వారి సమస్యలను తెలుసుకుంటున్నట్లు హోంమంత్రి తెలిపారు. ప్రజల నుండి వస్తున్న వినతులను తీసుకొని సంబంధిత అధికారులను వెంటనే పరిష్కరించాలని హోంమంత్రి తానేటి వనిత ఆదేశించారు.

## ప్రమాదాలకు నిలయంగా కరప్ మార్కెట్ సెంటర్

**విశాలాంధ్ర - కరప :** కరప మార్కెట్ సెంటర్ నిత్యం రద్దీగా ఉండడంతో రోజుకొక ప్రమాదం జరుగుతుందని, ప్రయాణికులు ఆవేదన చెందుతున్నారు. గత నాలుగు రోజుల క్రిందట ఆంధ్రజ్యోతి విలేకరి తుమ్మలపల్లి సత్తిబాబు ప్రమాదానికి గురైన సంఘటన మరిచిపోక ముందే గురువారం ఎంపీపీ పెంకె శ్రీలక్ష్మి సత్తిబాబు కారును ఇటుకల లోడు ట్రాక్టర్ ఢీకొనడంతో ప్రమాదం త్రూటులో తప్పింది. ఏ రోజు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రయాణికులు తమ ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నామని వాపోతున్నారు. దీనికి ప్రధాన కారణం పోలీసులు ట్రాఫిక్ నిబంధనలను అమలు చేయడంలో అలసత్వం చూపుతున్నారని దీనిపై జిల్లా ఎస్పీ తగు చర్యలు తీసుకోవాలని ప్రజల కోరుతున్నారు.